శిల్పి

[కథ]

'శాసుపో'

ప్రకోపకాలం సమీపించి చిత్రచిత్ర వర్ణాలతో కాంతులను ప్రసరిస్తూ, కవకవలాడే వేళ. అర్ధనిమీలిత అక్షియుగళంతో మోకాళ్లమీద నిలుచుగాని తనను చెక్కుతూ ఉన్న ప్రతిమదగ్గరగా శిల్పి సుభాసీనుడు. అనతిమారంలో ఆదర్శప్రాయమైన లలితాంగి శ్వేతవస్త్రంతో, అర్ధనిమీలితమైన కేలిముసుగుతో, తన ఇల్లతో పమిత లైన బాహుద్వయానికి నాట్యభంగిమల నర్పించి సోఫామీద ఒయ్యారంగా ఒరిగిలబడింది. పరంతేయారయింది ప్రతిమ. మిగిలినదానికి కూర్చాది పరికరంతో చిత్రం తీసికొంటూ సవరించుకొంటున్నాడు...

"కొంచెం తెలయెత్తాలి. మలుకం పరిణామవటంలేదు. వెనుకకు వ్రాలితే ఒకింత పరిపోతుంది...అంతే...ఆకాలిమీద నున్నెత్తు పరిగ్రహాలటంలేదు...స్మితాననంవిలాసకేళులలో జలకాలలాడేట్లు ఆదర్శంగా ఉండాలి...ఎడమచేయి కొంచెం కుడివైపుకు తిరిగి వంగిపోతే...అలాగే...అవాంగవీక్షణాలు హృదయం మీదికి పోవాలి..."

"ఎంతకాలమిలా ఉండాలి నేను?"

"ఎపోయింది. రెండునిమిషాలల్లో చిత్రం తయారుచేసికొంటా. మళ్లీ రేపు ఉదయం దాకా నీ విలా కూర్చోక్కర లేదు."

అని సంభాషిస్తూ చిత్రం దిద్దికొంటూ, చెక్కుతున్న ప్రతిమను తీక్ష్ణంగా పరిశీలిస్తున్నాడు. ఆమె ఇంకా అలా కూర్చోలేక పోయింది.

"ఇక అవశిష్టాన్ని రేపటికి వాయిదా వేయండి"

"అలాగే దేవి ఆజ్ఞ శిరసావహిస్తాను."

"చాల్లెండి మీకుకాగా తగిలిపోయింది ఇందాకటినుంచీ వేధించుకుతిన్నారు. ఇక మీకూ విసుగు పుట్టినట్లుంది పరేనని అంగీకరించారు. లేకపోతే వదలి పెట్టేవారేనా?"

"శిల్పోద్యోగాన్ని ఆరాధించే పర్యంతమూ నీ వేమన్నా మూయమాటాడటానికి వీలులేదు"

"ఈ పోకిరీమాటలు మానెయ్యండి. ఎవరన్నా వింటే నవ్విపోతారు"

"యథార్థం చెప్పి నేనవ్వెందుకువస్తుంది?"

"ఇకోకటా పైగా. పరే కానీయండి మీరు ఆవిగ్రహాన్ని ప్రేమిస్తున్నారా, నన్నా?"

"ఉభయులనూ"

"ఆ చెలా కురురుకుంది. నన్నీపురాలితో తుల్యమా నేన?"

"కాకపోయినా, నీవల్ల ఉద్భవించినది కాబట్టి నీప్రతిమనుకూడా ప్రేమించటం నావిధి."

"అయితే నన్ను నిరాదరం చేసికొన్నట్లేగదు?"

"ముఖ్యంగా శిల్పానికి నయనానాగాయంటావని. జగదేకసుందరిని వేరెతెలుపుతో భావించటం పాపంకిమీ? అదే నాకారణం."

"ఏతే నేశోకటి కోరుకోవాలి, ఇస్తానని వాగ్దానం చేసిపక్షంలో చెప్తాను."

"అలాగే. నీకిష్టక నేనేంచేసుకోవాలి?"

"ఇది మీప్రథమచిత్రమేకదూ?"

"అవును."

"మీ చిత్రాలకన్నింటికీ ఆదర్శంగా కూర్చున్నంగుకు మీప్రథమశిల్పాన్ని నాకే ఇచ్చివేయాలి. ఇస్తారు కదూ...వాగ్దానం చేశారు"

"అక్కర్యా ఇస్తాను. ఇంకేనా నీకోరిక? మరేమో నా కలవికానిది కోరతానేమనుకొన్నాను."

"ఇక మీ శిష్యుంవచ్చినట్లు వేధించండి. అత్యంతోత్సాహంతో కూర్చోంటాను. నా కేపాటిక్కేమీ లేదు. ధన్యురాలనై నా కీఘడియనుంచీ..."

ఇలా ఇష్టాగోష్ఠిలో కాలచక్రం క్రమంగా వదలిపోతున్నకొద్దీ నవాంబుదాలతో గగనమలంకృతమైనది. అంబుదాల్లో ఉపకను లేకలేదు. కాని పందువెన్నెలలో స్వచ్ఛంగా ప్రకాశిస్తున్నవి. మధ్యమధ్య మేఘుబృందాలకు ఓడిపాయి చంద్రుడు పరుగెత్తుతున్నాడు. కాని శరచ్ఛేషము ఆకస్మికంగా వర్షావతారమెత్తితే?...

శిల్పం క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నది. అంతా తయారైనట్లే ఎంచవచ్చు. చిలవలు పలువలు వేసి విరాజిల్లుతూ ఉండే ఆప్రతిమను తేరిపారగా చూచి ఒకనాటి యుషోదయవేళలో భర్తతో ముచ్చటించదలచింది. దగ్గరచే మెరుగులు, వన్నెలు పెట్టుతూ దరహాసంతో ఆలోచిస్తున్నాడు. ప్రత్యాన్నర్థకాలను ప్రసరింపజేసే దృక్కులతో ప్రేయసి చెంతనే నిల్చున్నది. క్రీగంటితో నామెను, ఏమిటినీ అభిప్రాయమన్నట్లు అవలోకించినాడు.

"ఆవైట చూడండి ఎలా చేశానో. ఎడం చేతినొదికి అంతే కిందగా వస్తే ఏంబాగుంటుంది? కొంచెం కుడిప్రక్కకు లాగాలి. కైశికిబంధం అంతే ఘట్టిగా బంధింపబడితే స్వేచ్ఛ ఎలా కురురుతుంది?"

"ఇదికూడా సజీవేనని భ్రమపడుతున్నావా?"

"అలా ఉండకపోతే ఏంబాగుంటుంది. నా కివ్వాలసిన కానుకనైనా నే కోరుకొన్నట్లు తెలుపుకొనాలి...చేతిని కొంచెం వాలిస్తే...!"

అని ఏమేమో సలహా లిచ్చింది. శిల్పియైన ప్రియునకవన్నీ నచ్చినై. తదనుగుణంగా చిత్రించటానికి పూనుకొన్నాడు...శిల్పం చాలవరకు పరిపూర్ణమైనది....

ఒకనాటిసదోషకాలంలో శిష్యుని పరామర్శించటానికి గురు వేంచేసినాడు. శిష్యుని భార్య గృహకృత్యా లేవో నిర్వర్తించుకుంటున్నది. మణివేదికమీద ప్రతిమ దీపకాంతిలో జీవిష్యమానంగా వెలుగుకున్నది శిష్యుని ప్రతిభావ్యుత్పత్త్యభ్యాసాలకు గురువు మురిసిపోయి, ముగ్ధుడైనాడు. కాని ఆ ప్రతిమ ఎవరిదో తనకు సరిగా బోధపడలేదు. చీకటి తన కృష్ణవస్త్రాన్ని మెలమెల్లగా పరుండబెట్టసాగింది. ప్రశాంతత అశాంతరాల నాలకించింది. చిరునవ్వుతో గురువు,

"నీవు చేసిన శిల్పాలను చూసిపోవటానికి వచ్చాను."

"ఇదే నాప్రథమకృతి."

"సజీవంగా తెచ్చావు. ఎంతకాలం పట్టింది నీకు?"

"మీదగ్గరనుంచి సెలవు తీసికొని, వెంటనే స్నాతకుడినై ప్రారంభించాను. ఇప్పటికిలా విధంగా వచ్చి."

"గురుదక్షిణ త్వరలో అందజేస్తే సంతోషిస్తాను. ఇంకా నా కాయుర్దాయము ఎంతో లేదుమరి"

"....."

"ఏమిటి ఆలోచిస్తున్నావు? ప్రస్తుత మీ ప్రతిమ నీయదలచుకోలేదా? అవును. ఇంతి సౌందర్యంతో తయారుచేసినదానిని వదలుకోమంటే నేను మాత్రం వదలుకోలేను. ఊరికే మాటవరసకు. జ్ఞాపకంచేశాను. దక్షిణ కేమిటి...ఆసంగతి విస్మరించు. ప్రథమశిల్పాన్ని ఇస్తానని నువ్వు పలికినా ఆశొందరలో, ఫరవాలేదు. తర్వాతిప్రతిమను ఇవ్వవ్చులే."

శిల్పంనేర్పినవా డాచార్యుడు. వేతన మే మీ పుచ్చుకోకుండా ఉచితంగా నేర్పి, గురుదక్షిణ కోరుకొనమని బలవంతపరిస్తే శిల్పాన్నికృతిగా ఇవ్వనున్నాడు. శిష్యుడు దారిద్ర్య వంశంనుంచి వచ్చినాడు. కాని సహజమైన ప్రతిభాదు లితనిలో ఉన్నవని గుర్తించి గురువు చేరదీశాడు. తత్కృతజ్ఞతకుగా తన ప్రథమశిల్పాన్నే అర్పిస్తానని వాగ్దానం చేసి వచ్చినాడు. కాని ఇప్పుడో...తనశిల్ప కళకు నమూనాలుగా ఉంటుందని త్రిభువనైక సుందరిని, పద్మినిని వివాహమాడినాడు. ఆమె కేం తెలుసు గురువుతో ఈవాగ్దానం పూర్వమే చేశాడని. అతన్ని ప్రథమశిల్పాన్ని వాంఛించింది. ఆకళాపిపాసలో భౌతికలోకానికి సంబంధించినదంతా విస్మరించాడు ప్రియుడు. ఆడిగినదే తరువాయిగా పరేనని అంగీకరించాడు. మళ్లీ ఇవాళ గురువు వచ్చి జ్ఞాపకంచేసేదాకా ఈపూర్వవృత్తాంతమంతా విస్మరించాడు. శిల్పశాస్త్రమును తెలిపినవా డాచార్యుడు. శిల్పమునకు రూపము పొదుగునట్లు చేసినది ప్రేయసి. ఇద్దరూ ఒకవస్తువునే అభిలషించారు. చిత్రఫలకంమీద ప్రదర్శింపబడినట్టిది అన్నీ అతని మనసులో రివ్వున తిరుగుతున్నవి. ఈదీర్ఘాలోచన చూచి గురువు విస్మయ పేట్టుడై "ఏమి టీమంతనం? ఏదీ సరిగా చూడనీ చిత్రాన్ని" అని సమీపించి, తేరిపార చూచి ముఖరేఖలను త్రిప్పినాడు. ధ్యానైకచక్షుష్కుడై శిష్యుడు శిల్పాన్ని పరికిస్తున్నాడు.

"కైశికీబంధం మరీ జారిపోయిందే. కొంచెం సవరించాలి. పద్మాన్ని కొంచెం లోపలకు పెట్టాలి. చేతిని కొంచెం మెత్తాలి... పైట మరీదక్షిణపార్శ్వాన్ని అంతా కప్పివేస్తున్నది. సరియైన చిత్రంలో ఇలాగే ఉంటే సార్వజనీనంగా ఉండదు. నా అనుభవమది. ఫాలభాగాన అర్ధచంద్రాకృతితో తిలకం దిద్దకపోతే చక్కదనం బాగా రాణించదేమో?...ఏదో ముసలివాణ్ణి, పాతకాలపు ఆచారాల కలవాటుపడినవాణ్ణి. మారోజుల అభిప్రాయాలు చెప్పినాను. అంతే కాని మళ్లీ దీన్నంతా దిద్దమని కాదు...దిద్దితే మళ్లీ ఈచైతన్యం ఉండదేమోనన్నట్లు తోస్తుంది. గురువుకు వన్ని తెస్తున్నావు. ఇన్నాళ్లకి నా అదృష్టం ఫలించింది" అంటూ గురువు ఆసీనుడైనాడు. శిష్యుడుమాత్రం తదేకదీక్షతో కంటిపాపమూలంగానే అభినయం చేస్తున్నాడు. ప్రొద్దు పోయింది. గృహస్థోన్ముఖుడై గురువు లేచాడు. శిష్యు డనుసరించాడు. దారిలో విషాదగీతికలను మాత్రమే ఆలపించే కీచురాళ్లు ప్రణవస్మరణానుకరణాలు చేస్తున్నవి. నోటమాట లేకే లేకుండా ఇద్దరూ నడవిచిత్రమైనట్లుతున్నారు. విద్యుత్తులు క్షణక్షణానికీ తొంగిచూస్తూ దారురుయాత్రలాడుకొంటున్నవి. గురువుగారి ఇల్లు సమీపించింది. ప్రణామపురస్సరంగా సెలవుతీసికొని, శోకక నెరవేరుస్తానని ఒప్పందంచేసికొని, శిష్యుడు వెడలినాడు....

అంతే...మర్నాడుదయం గురువుగారు మరణించా రని వార్త వెంటనే వచ్చింది. దహనాదికం యథావిధిగా జరిగింది. శిష్యుడు కన్నీటిబిందువులతో బూడిదమిగిలిందాకా నిలిచిపోయినాడు...ప్రధానమైన శిల్పానికి అనుకరణగా గురువుగా రిచ్చిన సూచనల ప్రకారం రెండవప్రతిమను మొదలుపెట్టినాడు. మొదటి చిత్రాని కింకా మెరుగులు పూర్తికాలేదు. రెండవది పూర్తికాబోతున్నది. దైన్యరేఖలు తాండవించే ముఖంతో ప్రేయసి చెంతనే సాగిలబడిఉన్నది.

"అచిత్రం పూర్తికాకముందే దీని కేం. తొందర?"

"ఈసారి నీసహాయంలేకుండానే రెండవది చేయగలనో లేదో చూడాలని."

"దానిని అనుకరించటమే గా ఇది. సహాయం లేకపోయిం దెప్పుడు?"

"మరి అప్రథమచిత్రాన్ని నాకు కానుకగా ఎప్పుడిస్తారు?"

"....."

"రేపు నాజన్మదినం. అప్పటికి తయారుచేసి ఇస్తే ఎంతో బాగుంటుంది...చాల్లెండి ఈ ఆలోచనలు. ఎవరికి తెలియవు ఈ వేషాలు."

"....."

"అదే నే వద్దనటం. మీ యెత్తులన్నీ నాకు తెలుసు. అచిత్రి మేమో చాలా బాగుంది. అందుకోని దాన్ని రెండవదానిలాగా చేసి చివరకు పూర్తిచేసి రేపే ఇవ్వాలి. అధ్యంగనంచేసికొని దేవిపూజచేసికొని, కుంకుమధారణం చేసికొనినట్లుగా...ఆలోచించుకోండి, అంతే వ్యవధి."

"రెండవదికూడా పూర్తికావాలి. ఎలానైనా ఓపికపట్టితే రేపుసాయంకాలానికి సమర్పిస్తాను నీవుకోరినకానుక."

"ఏమిటి మీ కాపట్టుదల?"

"ఏమీ లేదు. కాని ఒకటుంది..."

"....."

"నా స్మరణశక్తిని నిందించ నంటే చెప్తాను."

"ఇదొకటా పైగా. మీరు నిందించాలిగాని, నే నెప్పుడన్నా ఏమన్నా అన్నానా మిమ్మల్ని. ఆలోచించుకొని మాట్లాడండి."

"మహా అన్నావులే. ఎప్పుడూ నీవు నెపంనామీద వేయటమేగా."

"అవునులెండి. ఏతే పరేగాని చెప్పండి."

"సుకుసలం వీడేబప్పుడు నాప్రథమ శిల్పం..."

"ఎవరి కిస్తా నన్నారు?"

గురువుగారికే. పొరపాటున మరచిపోయినాను. ఆయన ఈమధ్యనే మరణించారు. తత్స్మృతికిగా ఆయన ఆరామంలో దాన్ని ప్రతిష్ఠించాలి. అందుకని నీవు కోరిన శిల్పం రెండవదిగా అయ్యేటట్లు పూర్తి చేస్తాను. క్షమించాలి..."

ఆ మెముఖంలో సిగ్గు, విచారం, దైన్యం, భయం ఒక్కసారిగా ఆవృతాలైనవి. ఏమి చెప్పాలో తెలియలేదు. ఒకవైపు శిల్పాచార్యునికి వాగ్దాన మనతిక్రమణీయంగా కనపడుతున్నది. ఇంకొకవైపు శిల్పరాజ్ఞియైన తనకు చేసినవాగ్దానం. వా రిద్దరిలో ఎవరు ముఖ్యులు? ఆమె నిర్ణయించుకోలేక పోయింది. అతడూ అంతే, ఇద్దరూ మానవ్రతాధిష్ఠితులైనవారు.

ఆరాత్రే జాగరణ జరిపి గురువుగారికి ప్రతిమను తయారుచేసి, ఉషోదయాత్పూర్వమే స్నాతుడై గురుపలారామంలో ప్రతిష్ఠించి వచ్చినాడు. ప్రేయసి పూజపాటకం చేసి రక్తాంచలంతో ఉన్న శ్వేతవస్త్రం ధరించి, పసిడిచాయకంచుకాన్ని తొడిగికొని, జారుసిగలో జపాకుసుమాలను ముడిచికొని పతికి వందనంచేసింది. త నంతకముందే పూర్తిగావించిన శిల్పప్రతిమ నామెకు నివేదించుకొన్నాడు. అతకన్నమీద చిరునవ్వు తెచ్చుకొని, ప్రతిమకు రక్తోత్పల్లమైన కుంకుమను పలదింది. అయింట్లో ఇద్దరుస్త్రీ లున్నారనే భ్రాంతిని పరిసరప్రకృతి అంతా అవలంబించక తప్పిందికాదు.

కాని మెముఖంలో ఆనాకానాటికి కళ కొరతపడుతున్నదని భర్త గ్రహించాడు. ఆమెకు తెలియనీయకుండా ప్రతిమదగ్గర మోకరిల్లి తనతప్పు క్షమించవలసిందన్నట్లుగా నిత్యం జపించే వాడు. ఒకరోజున ప్రేయసికంటబడిం దీదృశ్యము. తుహిన జలంలాగా కన్నీరుతొట్రుపడి అతనిచుబుకాన్ని ఉపస్పర్శించింది. చకితుడై లేచినాడు. ఆదర్శంగా తనచే చిత్రానికి కూర్చోపెట్టి నిర్మాయించటాని కధికారం మానుకుంటేనే యుక్తతమంగా కన్పిస్తుందని తన అభిప్రాయంగా చెల్లడించింది. జీవరేఖలను గోరి ముగ్ధుడైపోవాలని యెంచిన శిల్పి,ఇతర ప్రకృతిదృశ్యాలను చిత్రించలేకనా ఈఅవస్థలో చిక్కింది,..కాని త్రిలోకసుందరిని చిత్రిస్తే ఆమెద్వారా తనపేరు శాశ్వతంగా ఉండిపోతుందని విశ్వసించినాడు పాపము.

ఇక తనశిల్పంలో స్త్రీ ఆకృతికి స్వస్తిచెప్పేనే కాని ప్రణయిసీప్రశాంతిదవదము లభించదు. అతని కిది అంతా తెలుసు. సరేనని అంగీకరించి, ఆమెకు మోకరిల్లి తన శాస్త్రయించిన నిర్గళభావాన్ని త్యజించినాడు కుసుమవిలేపంచేత సరీకరించి కస్తూరికలతో తమోద్వారాలను బంధించివేసి, సమందవిహసితదృగంచలాలతో రాగమాలికలను సర్వత్ర అలంకరింపజేసి, పూజాద్రవ్యయుక్తకరాజ్ఞాలతో దేవీప్రతాన్ని అనుష్ఠింపజేసి, అరుణమాల్యాలు అలంకారాలుగా ప్రవర్తిల్లుతుండగా, జపాకుసుమప్రసవం ధమిల్లంలోనుంచి తొంగిచూస్తు స్థిరను చేర్చుతుండగా, సర్వాంగశోభితయై, దేవి అనుగ్రహించింది. కాని అనుగ్రహం శిల్పత్యాగమైతేనే లభిస్తుంది. "క్రీతోస్మి తపోభిః" అన్నాడు. శిలాప్రతిమకు కావలసిన అలంకరణాలన్నీ చేయటానికి మాత్రమే అనుజ్ఞ...శాంత్యుత్సాహంతో శిల్పి ప్రేయసిని శిలాప్రతిమను తోడుగా పెట్టుకొని కాలయాత్రలో తేలిపోయినాడు. లోకానికి మాత్రం అతడు శిల్పి అని తెలియదు. తెలియకపోతేనేం?

కథలుగాథలు

(2-వ పేజీ తరువాయి)

భారతదేశతిత్వనేత్రయైన 'పిల్పే' ఋషి రచనలలోనుండి గ్రహించినట్లు వ్రాశాడు. ఈ ఫ్రెంచిగ్రంథములో ఒక గొల్లభామ తలమీద పాలకుండ పెట్టుకుని సంతకు చెడుతూ, అపాలకు అమ్మితే తనకు లాభంవస్తే తాను సంపన్నురాలై అనుభవించే ఆనందాన్ని ఊహిస్తూ ఒక్కగంతు వేస్తుంది. అంతట అకుండ కిందపడి బద్దలై పాలు ఒలికిపోతాయి. దీని మాతృక అయిన అసలు పంచతంత్రంకథలో ఒక ముసలిబ్రాహ్మణుడు తాను సంపాదించిన పేలపిండి భాండమును తాను పరున్నచోటికి పైన ఒకమేసుకు తాలిస్తాడు. దేశంలో క్షామం కలిగినప్పుడు ఈ పేలపిండిని అమ్మితే తనకు అమితధనం కస్తుందనిన్నీ దానితో తానుపసులను గృహమును సంపాదిస్తాననీ, అంతట తనకు పెద్దకట్నమిచ్చి రంభలాంటిపిల్ల నిచ్చి పెళ్లిచేస్తారనీ తనకు పండులాంటి పిల్లవాడు పుడతాడనీ వాడు అల్లరిచేస్తూవుంటే పిల్లవాణ్ణి తీసుకుని వళ్లమని పెళ్లాన్ని పిలిచి చెప్తతానన్నిన్నీ, అనిదనినిపించుకోకపోతే తనకు కోపంవచ్చి ఇలాగ ఒక్క తన్నుతన్ను తానన్నిన్ని ఆపేలపిండికుండ నొక్కతన్ను తన్నుతాడు. అది అతని నెత్తిమీద పడి పగిలిపోయి పిండి అంతా కిందామీదా పడుతుంది. లాభాంబెయిన్ రచించిన గ్రంథములో ఇంకొక పంచతంత్రంకథ ఇది:—ఒక అడవిలో ఒకఅడవి పందికళేబరము, దానిదగ్గరలోనే ఎక్కుపెట్టివున్న విల్లు అంబులూ, వాటి పక్కను చచ్చిపడివున్న ఒకపేట కానిశవమూ ఒకసక్కపు కనబడతాయి. ఈ అడవి పందికళేబరము తన కొకనెలకు సరిపోతుందనీ వేలగాని శరీర మొకవారమునకు సరిపోతుందనీ ఆలోచించి అప్పటికి ఆవింటివారిని రుచిచూద్దామని పేరాసగల ఆసక్కి దానిని కొరుకుకుంది. అంతట ఆ విల్లంబులోని బాణం వచ్చి గుచ్చుకుని అది చస్తుంది.

క్రీ. శ. 753-774 మధ్య ప్రస్తుతపు ఇరాకు దేశంలో బాగ్దాదుకు రాజధానిగా మహమ్మదీయరాజ్యాన్ని పరిపాలించిన కాలీఫ్ ఆల్మన్సూర్ కాలంలోనే పర్షియాభాషలో నుంచి "కలిలహ్, దిమ్నహ్" అనే పేరుతో పంచతంత్రకథలు అరబ్బీభాషలోకి అనువదింపబడినవి. ఆకాలంలోనే సిరియా దేశంలో "డమాస్కస్" నగరంకాపురస్తుడైన జాన్ అనే క్రైస్తవు డొకడు క్రైస్తవమతధర్మాన్ని బోధించే వుద్దేశ్యంతో బర్లాం జోసఫట్ అనే కథ నొకదానిని రచించాడు. ఈ కథ ప్రాచ్య పాశ్చాత్యభాషలలో చాలా ప్రసిద్ధిచెందినది. ఇందులో ఒక్కొక్క ధర్మాన్నీ నీతినీ బోధించడానికి ఒక్కకథ, ఉపాఖ్యానము, చెప్పబడింది. ఈ కథల మూలక లన్నీ చాలావరకు హిందూదేశపు కథలే. దీని కథానాయకుడైన జోసఫట్ రాజకుమారు డెవరో కాదు; సాక్షాత్తు గౌతమబుద్ధుడే! ఈ జోసఫట్ శబ్దము బోధిసత్త్వుని నేశబ్దాయొక్క యాపాంతర మే. గ్రీకు రోమక క్రైస్తవ మతసిద్ధాంతాలలో ఈ జోసఫట్ దేవాంశసంభూతుడైన మహాత్ముడుగా పరిగణింపబడుతున్నాడు. గ్రీకు క్రైస్తవులు ఆగస్టు 26 వ తేదీన ఈయన పుణ్యదినముగా పరిగణించి ఆరాధనలు జరుపుతారు. రోమకక్రైస్తవులు నవంబరు 27 వ తేదీ ఆయన పుణ్యదినముగా ఎంచి ఆరాధనలు చేస్తారు. ఎక్కడనో తూర్పున (హిందూదేశంలో) ఒకనాస్తికమతస్థాపనాచార్యుడు ఇలాగ ఒక క్రైస్తవమహాత్ముడుగా పరిణామం చెందడము ప్రపంచ మతిచరిత్రలో అత్యాశ్చర్యకరమైన ఒక విశేషవిషయము.

(A History of Sanskrit Literature A. A. Macdonell M. A. P. & D. pp (368-370, 417-420)

శంకలు-సమాధానాలు

(2-వ పేజీ తరువాయి)

ఇక పూజ్యమిత్రులైన శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రులవారి విషయము - శ్రీ శాస్త్రులవారితో నాకు ముప్పైయేళ్లుగా పరిచయ మున్నది. వారి భాషాసేవనుబట్టి వారి నొకగురుస్థానములో పెట్టుకొన్నాను. మొన్నటి జూలయి నెలలో మేము సుంటూరిలో కలుసుకొన్నప్పుడు మరల వేడితిని. ఎక్కడెక్కడనో పడిఉన్నవి. కొన్నిటిని కొన్నిపత్రికలలో ప్రకటించి ఉన్నాను. ఇలుచేరగానే వెతకి పంపుతామని రి. అతరువాత రెండుజాబులు వ్రాసిని "భాషాయజ్ఞము"ను నేను ప్రచురించినతరువాత "కబుర్లు" సందర్భమునవారు నాప్రయత్నమునుగురించి ప్రస్తావించి నారు. "పంపిస్తానన్నాను. పంపిస్తాను" అని వ్రాసినారు. దానిని చూచినతరువాత మరల జాబు వ్రాసినాను. పంపిస్తారని నాకు విశ్వాస మున్నది.

కావలసినదివని; కబురులు కావు

అది అట్లా ఉండనివ్వండి. తెంకుశంకలకు సమాధానము చెప్పి విరమిస్తాను. అందు మొదటిది. "లక్ష" అనేనియమమేల అనేది. లక్ష అనేది బౌపచారికమని ఎవరైనా అనుకోవచ్చును. కాని, "లక్ష" కూర్చవలెనని యే నా సంకల్పము. అన్నిసామెతలన్నవా అంటే ఉన్నవనే నా విశ్వాసము. లక్ష కాదు, పదిలక్ష లుండవచ్చునని నా అన్వేషణములో క్షణక్షణమూ ఋజువౌతున్నది నాచిన్న ఆవరణములోనే ఏభైవేలు చేర్చుకోగలిగినప్పుడు మహాంధ్రలోకములోని సామెతలకు "లక్ష" నియమము పెట్టుకొనడము అతిసాహసమని ఎవ్వరూ తలచరుగదా అనే ధైర్యముతో అట్లు ప్రకటించినాను. తలిస్తే అది నాతప్పు కాదు. వారి ధైర్యలోపము. అట్టి సంఖ్యాబాహుళ్యములో "నిఖారసు" అయిన సామెతలు మాత్రము చేరవేమో అని మరి ఒకశంక. అట్టి శంకగలవారి కొక్కటే సమాధానము. "నిఖారసు" అంటే అచ్చ తెనుగు పలుకుబడి, అచ్చతెనుగువారి నోళ్లనుండి నిత్యమూ ప్రస్తావకుశమున వచ్చి తాత్కాలికప్రయోజనములు నిర్వర్తించుకొన్న, సత్యగర్భితమైన, అనుభవసారములను తెలియజేసే, లేక ఉపదేశము చేసే ఒక ఉపమావాద్యలంకారసహితమైన చిక్కనివాక్యము అని ఒకకొండగుర్తు నిర్వచనము నేర్పాటు చేసుకొన్నాను. కాని, ఈ నిర్వచనము చాలదు. సామెతల తత్త్వము చాలా తరచవలసి ఉన్నది. "నిఖారసు" సామెతనుగురించి నా గ్రంథము ప్రకటించినప్పుడు పీఠికలో ప్రసంగిస్తాను. "లక్ష" అనేపదము కాలమును ననుసరించి, దేశమును ననుసరించి, సంకల్పమును ననుసరించి, పాశ్చాత్య ననుసరించి, ఇంకా ఎన్నిటినో అనుసరించి సంపూర్ణమునేఅర్థము గల దానినిగా స్వీకరించవలసిన దని మనవి "లక్ష" అనేది ఒకమితి. అనంతములో ఒక అడ్డగీటు. ఇది నేను పెట్టుకొన్నగీటు. ఇతరులు నేడుగాని, రేపుగాని, మరికొన్నిగీటులను పెట్టుకొనవచ్చును. కావలసినది పని, కబురులు కావు. చాలామంది నా కింతవరకూ సాయము చేసినారు. వారి కందరికీ కృతజ్ఞుడను. వారివలెనే ఇంకా ఇతరాంధ్రభాషాభిమానులు సాయపడ ప్రార్థిస్తున్నాను నాకు సాయపడినవారికేళ్ల నన్నిటినీ గ్రంథప్రకటన సమయములో పీఠికలో పొందుపరచ్చాను.



గర్భస్రావము

పెద్దద్వారము, ప్రసవము, తరువాత కేశములు ఎటుల మాడిపోవునో అటులనే గర్భస్రావము వెనుకకూడ రాలిపోవును. కొద్దిజబ్బుచేసిన తరువాతకూడ జుట్టు రాలిపోవును. జబ్బుతో దినులు ప్రారంభించిన ఎక్కువగా రాలిపోవును. కొన్ని విపరీతపరిస్థితులలో అమితముగా రాలిపోవుచున్నను, కేశవర్ధినితో అట్లు రాలుట మాన్పుకొనుము.

జుట్టు రాలుట హాని రమైనది. కాని అది తప్పని విధికాదు. ఎందువల్ల నవగా దానిని నివారించుటకు కేశవర్ధిని కలదు. జబ్బు సమయములలో కేశవర్ధినితో మీ జట్టును రాలకుండ రక్షించుకొనుడు. 5

కేశవర్ధిని

యిప్పుడే కేశవర్ధిని తెప్పించి మీ శిరోజములను జాగ్రత్తపర్చుకొని, సౌందర్యమును పొందుడు.

కేశవర్ధిని	అణాలు	0-12-0
కేశవర్ధిని సాంపూ	,,	0-12-0
కేశవర్ధిని క్రీం	రూ.	1- 0-0

ప్యాకింగు పోస్టేజి అధికము.

వర్తకులందరివద్దను దొరకును లేక

సౌత్ యిండియా కెమికల్సు,

158, తిరువెంకటస్వామి రోడ్డు, ఆర్. యస్. పురము కోయంబత్తూరు.

యౌవనము

మలబద్ధకము, నస్వప్నస్ఖలితము పోటి! మందన మంజరిమాత్రలు శ్రేష్ఠమైన ఔషధం. ధాతుపుష్టివృద్ధిపరచి ఉత్సాహంచేకూర్చును. డిల్వీ కూ 1 మంజరిమాత్రలు ఫార్మసీ, 184 బైవాలజారు, బ్రాంచు తెలాలి ఏజంట్లు:—ధనలక్ష్మీ అండు కో. కాకినాడ:—లక్ష్మీనారాయణ అండ్ కో, హెయిన్‌రోడ్డు. రాజమండ్రి:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కురోడ్. కొండాపుర:—నేటివు డ్రగ్గిస్టు పానగాలగూడ. బల్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్రోలజారు. తిరుపతి—త్రిలింగ మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్డు. కరకరాండి—గట్టు నారాయణప్ప అండ్ సన్సు

సులభమార్గము

దగ్గు, ఆయాసము నివారించుకొనుటకు

కాశ్మీర్ ఒకటే

శ్రీ రసముద్రం ఫార్మసీ, రాజమహేంద్రవరము.

అత్యద్భుత జ్యోతిషము

ఒక అచ్చాఫీసుపుస్తకపోయి హస్తరేఖలు స్పష్టముగా కనబడుటట్లు 2 అరచేతిముద్రలు పంపినచో జననతేదీ, లగ్నము, రాశి, అంశ, దశాశేషములు సరిగా వ్రాసి 12 భావఫలములు అనగా తర్వాది 24 ఫలములకు రు 8-6-0 లు అగును. అందుకు అడ్వాన్సు రు. 4/ ముందు పంపవలెను. వెంటనే జననవేది వగయిరాలు కనిపెట్టి దాఖలాకొరకు 4 లేక 5 ఫలములు ముందు పంపబడును. అని నచ్చిన పిమ్మట 24 ఫలములు వ్రాసి కొదురు రు 4-6-0 లకు వి. పి. గా పంపబడును. హస్త రేఖలతోబాటు యించుమించుగా ప్రస్తుతపు వయస్సు గూడ పంపవలెను. హస్తరేఖలుస్పష్టముగా పంపనివారు మా గ్రామముకు పిలువబడుదురు.

ఆకెళ్ల వెంకటశాస్త్రి,

గోపాలపురము & పోస్టు, (వయా) తణుకు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, తూ॥గో॥ జిల్లా

శాస్త్రీయమైన ఔషధములు.

శాస్త్రీయముగ తయారుకాబడిన ఔషధములు ఎట్టివ్యాధినైనను నివారణచేయగలవు. అట్టిశాస్త్రీయ ఔషధములను మిగుల శ్రద్ధతో తయారుచేయుచు ఆంధ్రుల ఆదరాభిమానముల బడయుచున్న సంస్థ

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,

చింతలూరు.

ఆలమూరుపోస్టు, తూర్పు గోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 30 బ్రాంచీలు గలవు. కేటలాగు ఉచితము.

"నా కుమార్తె సౌ॥ బాబాయని, 20 సం॥ముల వయస్సుగలది. గత రెండు సం॥లనుండి క్షయతో బాధపడుచుండెను. 103 డిగ్రీల జ్వరముండెడిది. మద్రాసు, త్యాగరాయనగర్, నాగేశ్వరరావురోడ్డు నందున్న కల్ప పండిట్ ఇ. శ్రీనివాసాచారిగారి కల్పచికిత్స భోందనతిల్యాతి దాదాపు గత రెండుమాసాలనుండి ఆమెకు జ్వరము రావటముపోయి, ఆరోగ్యంకూడా బాగుపడింది.

(సం.) కె. ఎం. రంగయ్యచెట్టి, ప్రొప్రయిటర్,

12-10-43. అన్నూర్ భాస్ బగవత్, అన్నూర్.

బాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

హెచ్చరిక! హెచ్చరిక!!

ఇంగువలన ఎల్లరకును తెలియపరచుట ఏమనగ, మా యొక్క లోకప్రసిద్ధ "జండు" ఆయుర్వేదఔషధములు అన్నిచోట్ల నుండును మా ఏజంట్లవల్ల అమ్మబడుచున్నవి కనుక కొన్ని "జండు" ఔషధములు అమ్మబడుట కోర్వలేక, కొందరు యితరమందులను, మా "జండు" ఔషధములు అని జనులను మోసపుచ్చుచు, అమ్ముచున్నారు అట్లు మోసపోకుండ, ప్రతిఔషధమును పాకేటిపైనను, బుడ్డిపైనను కనబడిన "ధన్వంతరి"మార్కు" ముద్రను, యుండుట చూచిన ఎంతమాత్రము మోసముయుండదు. "జండూ ఆయుర్వేదఔషధములు" అన్నిచోట్లయందును మారిటిస్టర్డు ఏజంటయొద్ద మాత్రమే దొరకును.

జండు ఫార్మసూటికల్ బ్రదర్సు.

మద్రాసు ఏజంట్లు. దామోదర్ & కంపెనీ, 113, సెనియప్పనాయకన్ విధి, పి. టి

మీ టైర్లు దీర్ఘకాలం మనేటట్లు చేయటానికి—